నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ జి.గోపి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 10.30 గంట వరకు కమ్మసంఘం, ఎంసీఆర్, ఫిలింనగర్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్నపూర్ణ స్టూడియో, బంజారాహిల్స్ రోడ్ నంబర్ 13 శ్రీరామ్‌నగర్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో.. ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు క్యాన్సర్ ఆసుపత్రి, టీఎన్‌ఆర్ హిల్స్, సిలికాన్ వ్యాలీ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో.. ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు నాందారి, శ్రీచైతన్య స్కూల్, ఇమేజ్ గార్డెన్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో.. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జహీరానగర్, కలెక్టర్ బంగ్లా, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్, ప్రశాసన్ నగర్ ఆంధ్ర బ్యాంక్, గఫూర్ నగర్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 12 గంటల నుంచి 12.30 వరకు ఆరోగ్యశ్రీ, అశ్వినీ హైట్స్, న్యాయవిహార్, కాకతీయ హిల్స్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి ఒంటి గంట వరకు పత్రికానగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 1.30 వరకు హోటల్ దస్పల్లా, సాగర్ సొసైటీ, యూకో బ్యాంక్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు స్టేట్ హోమ్, సాయి ఎన్‌క్లేవ్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ పేర్కొన్నారు.

గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలో..

మరమ్మతుల కారణంగా గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎర్రగడ్డ, పాటిగడ్డ, బేగంపేట చికోటి గార్డెన్ ఫీడర్ల పరిధిలోని బీఎస్ పురి కాలనీ, సుల్తాన్ నగర్, శంకర్‌లాల్ నగర్,నటరాజ్ నగర్, నేతాజీ నగర్, పాటిగడ్డ క్వార్టర్స్, ఎస్పీటీ నగర్ కల్లు కాంపౌండ్, ప్రకాష్ నగర్, రాహుల్ బజాజ్ ఆటో వెనుక ప్రాంతం, చీకోటి గార్డెన్ ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఎయిర్ పోర్ట్ హ్యాంగర్స్, శ్రీరామ్ నగర్ ఫీడర్ల పరిధిలోని ఐసీఐసీఐ బ్యాంక్ లైన్, భగవత్ పూర్, గగన్‌విహార్ కాలనీ, షేర్ ఖాన్ బస్తీ, రాజీవ్ నగర్, శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

రేపు మోడల్‌కాలనీ కమ్యూనిటీహాల్‌లో కమ్మ కులస్థుల సంక్రాంతి వేడుకలు

అమీర్‌పేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 29న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు మోడల్‌కాలనీ కమ్యూనిటీహాల్ ఆవరణలో సంక్రాంతి సంబురాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కొత్తపెల్లి మధుసుదన్ రావు, దండా బుచ్చిబాబు, మైనేని ప్రసాద్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో గంగిరెద్దుల విన్యాసాలు, అచ్చతెలుగు ఆటపాటలు, రంగవల్లులు, అతిథుల ప్రసంగాలు, ముచ్చటైన వినోద కార్యక్రమాలు, కమ్మనైన తెలుగింటి భోజనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున కమ్మవారు తరలి రావాలని పిలుపునిచ్చారు.

కుమారుడి చికిత్స కోసం వచ్చిన మహిళ అదృశ్యం


పోచవ్వ (ఫైల్)

బోరబండ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మహిళ అదృశ్యమైన ఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై తుల్జారాం తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా తిరాక్‌పల్లికి చెందిన పోచవ్వ(60) కుమారుడు ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో కొంతకాలంగా చికిత్స పొందుతున్నాడు. అతడికి సహాయకురాలిగా పోచవ్వ వచ్చింది. సోదరి సంగీత తమ్ముడిని (రోగి) చూడటానికి బుధవారం ఆసుపత్రికి వచ్చింది. ఈ సమయంలో తల్లి పోచవ్వ బయటికి వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో కూతురు సంగీత బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డేటింగ్ యాప్‌లో పరిచయం.. రూ.10 వేలతో ఉడాయింపు

బంజారాహిల్స్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): డేటింగ్ యాప్‌లో పరిచయమైన వ్యక్తి తన ఇంటికి వచ్చి రూ.పది వేలు బలవంతంగా తీసుకెళ్లాడని మరో వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ముంబైకి చెందిన చుర్‌కిత్‌సింగ్ ఆనంద్ షేక్‌పేటలో ఉంటూ ట్యాక్స్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నాడు. అతడు తరుచూ తన వివరాలను డేటింగ్ యాప్‌లో పెడుతుంటాడు. ఈ విధంగా ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈ నెల 26న ఇద్దరూ కలుసుకోవాలని నిర్ణయించారు. చుర్‌కిత్ సింగ్ తన ఫ్లాటుకు రావాలని సూచించగా సదరు వ్యక్తి వచ్చాడు. ఇద్దరూ కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఇంతలో సదరు వ్యక్తి ఆగ్రహంతో ఊగిపోతూ హంగామా సృష్టించాడు. తనకు రూ.పదిహేను కావాలని, లేదంటే అపార్ట్‌మెంట్‌లో బండారం బయట పెడతానని బెదిరించాడు. భయపడ్డ చుర్‌కిత్ సింగ్ పది వేల రూపాయలు అతని ఖాతాలో జమ చేశాడు. అనంతరం తాను మోసపోయానని గ్రహించి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యాసిడ్ తాగి వ్యక్తి ఆత్మహత్య

బోరబండ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో యాసిడ్ తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రగడ్డ బి శంకర్‌లాల్ నగరకు చెందిన చిరు వ్యాపారి మహేష్ (35)కు కల్లు తాగే అలవాటు ఉంది. ఎప్పటిలాగే బుధవారం రాత్రి కల్లు తాగి ఇంటికి వచ్చి మత్తులో ఉన్న మహేష్ బాత్‌రూం శుభ్రం చేసే యాసిడ్ తాగాడు. కొంత సమయం తర్వాత భార్య లావణ్యకు ఈ విషయం చెప్పడంతో వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మహేష్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏఐ అన్ని రంగాలకు విస్తరిస్తోంది

- ప్రముఖ శాస్త్రవేత్త రాజాబాబు

ఖైరతాబాద్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధస్సు అన్ని రంగాలకు విస్తరిస్తోందని ప్రముఖ శాస్త్రవేత్త యు.రాజాబాబు అన్నారు. ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో ఐఈఐ తెలంగాణ స్టేట్ సెంటర్, మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో 'ఏరోస్పేస్, రక్షణ రంగంలో కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం వినియోగం' అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజాబాబు మాట్లాడుతూ.. ముఖ్యంగా ఏఐ ఏరోస్పేస్‌లో డిజైన్ తయారీ, ఇంధన పొదుపు, పరికరాల్లో లోపాలను గుర్తించడం, నాణ్యతను మెరుగుపర్చడంలో ఎంతో ఉపయోపగుతుందన్నారు. అలాగే రక్షణ రంగంలో సరిహద్దుల భద్రత, ఆయుధాలు, మానవరహిత వాహనాల వినియోగంలో దోహదపడుతుందన్నారు. డీఆర్డీవో విశ్రాంత శాస్త్రవేత్తలు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ ఎం. రామ్మోహన్‌బాబు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం, దాని విశ్లేషను వివరించారు. ఈ సదస్సులో ఐఈఐ తెలంగాణ స్టేట్ సెంటర్ చైర్మన్ డాక్టర్ జి.వెంకట సుబ్బయ్య, కార్యదర్శి డాక్టర్ కె. సీతారాంబాబు, సహాయ కార్యదర్శి డాక్టర్ ఎల్.నిర్మలా దేవి పాల్గొన్నారు.

భువనగిరిలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి

భువనగిరి టౌన్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలోని ఎస్వీ లాడ్జిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. పట్టణ ఎస్ఐ కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా రాయపల్లి మండలం కొండూరు గ్రామానికి చెందిన కర్రె రాజిరెడ్డి(45) ఉపాధి నిమిత్తం కుటుంబంతో కలిసి కొద్దికాలంగా హైదరాబాద్ బోయిన్‌పల్లి ఉమానగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 16న ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాజిరెడ్డి మరుసటి రోజు వరకు ఇంటికి వెళ్లకపోవడంతో భార్య కర్రె సరళ బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో 17న ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఈ నెల 18వ తేదీన తెల్లవారుజామున రాజిరెడ్డి భార్యకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ వెంట తెచ్చుకున్న క్రిమి సంహారక మందును తాగుతూ వీడియో కాల్ చేసి చెప్పాడు. దీంతో ఆమె ఏడుస్తూ అడ్రస్ చెప్పాలని ప్రాధేయపడగా భువనగిరి ఎస్వీ లాడ్జి లొకేషన్‌ను షేర్ చేశాడు. ఆమె ఇచ్చిన సమాచారంతో భువనగిరి పట్టణ పోలీసులు ఎస్వీ లాడ్జికి చేరుకొని జిల్లా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


ఖైరతాబాద్‌లో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు


సోమాజిగూడలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్ తదితరులు


బీజేఆర్ నగర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎస్‌కే షరీఫ్ తదితరులు

సంస్కరణల రూపశిల్పికి నివాళి

ఖైరతాబాద్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): దేశాన్ని ఓ ఆర్థికవేత్త పాలిస్తే ఎలాంటి సంస్కరణలు తీసుకురావొచ్చో ప్రపంచానికి చెప్పిన నేత మాజీ ప్రధాని మన్మోహన్ అని.. ఆయన లేని లోటు దేశానికి తీరనిదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి అన్నారు. శుక్రవారం ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. బీజేఆర్‌నగర్‌తో పాటు ఎంఎస్ మక్తాలో మాజీ కార్పొరేటర్ ఎస్‌కే షరీఫ్, కాంగ్రెస్ కార్యకర్తలు నివాళులర్పించారు.

ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన నేత

అమీర్‌పేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంతో పాటు అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మేధావి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అని కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ అన్నారు. శుక్రవారం అమీర్‌పేటలోని పార్టీ కార్యాలయంలో మన్మోహన్ చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి ఆమె నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, గోదాస్ నవీన్, గుడిగె సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

పంజాగుట్ట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని, ఆయన మృతి దేశానికి తీరని లోటని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వినయక్ కుమార్, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ రమణ, లైబ్రేరియన్ కొత్త విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.


మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కోట నీలిమ తదితరులు


మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు


యూసుఫ్‌గూడలో నివాళులర్పించిన కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి బి.భవానీశంకర్

ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- సీఐటీయూ జూబ్లీహిల్స్ కన్వీనర్ అశోక్

పంజాగుట్ట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆశా వర్కర్లకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ ఆర్.అశోక్ డిమాండ్ చేశారు. శ్రీరామ్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో బస్ జాతా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 31న తలపెట్టిన చలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద సభ పోస్టర్‌ను ఆయన ఆశా వర్కర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, ఆశా వర్కర్లను కట్టుబానిసలుగా చేసి పని చేయించుకుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్రవంతి, శ్రీలత, మమత, జయలక్ష్మి, అశ్విని, సుజాత, రమాబాయి, క్రాంతిరేఖ పాల్గొన్నారు.


చలో హైదరాబాద్ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ అశోక్, ఆశా వర్కర్లు

యువతలో స్ఫూర్తి నింపేలా 'ఫౌండర్స్ ఫెస్ట్'

- 31, 1న నాంపల్లి పబ్లిక్‌గార్డెన్స్‌లో నూతన సంవత్సర వేడుకలు
- అడ్వెంచర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ.. ప్రవేశం ఉచితం

పంజాగుట్ట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): యువత, విద్యార్థులలో స్ఫూర్తి నింపుతూ నూతన ఏడాదికి సరికొత్తగా ఆహ్వానం పలికేందుకు ఈ నెల 31, జనవరి 1 తేదీల్లో అడ్వెంచర్ సంస్థ ఆధ్వర్యంలో నగరంలో ఫౌండర్స్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వికాస్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను సంస్థ ప్రతినిధులు సానియా, ఇస్మాయిల్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణలతో పరిశ్రమలు స్థాపించిన యువ పారిశ్రామికవేత్తల పరిశోధనలు, సంస్థలు స్థాపించే సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు, ప్రభుత్వ తోడ్పాటు వంటి విషయాలను యువతకు వివరిస్తారని తెలిపారు. నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న ఈ ఫెస్ట్‌ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. యువత, విద్యార్థులలో ప్రేరణ కలిగించేందుకు నిర్వహిస్తున్న ఈ ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రవేశం ఉచితం అని, ఆటపాటలతో వినోద కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.



ఫౌండర్స్ ఫెస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు


అయ్యప్పస్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని


పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్.గోపి గురుస్వామి తదితరులు

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

అమీర్‌పేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బల్కంపేటలో గురువారం రాత్రి అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఆయన తనయుడు సాయికిరణ్ యాదవ్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ.. అయ్యప్ప మాలధారణ 41 రోజులపాటు ఎంతో నిష్ఠతో స్వామిని పూజించే గొప్ప కార్యమన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, వనం శ్రీనివాస్, ప్రభుగౌడ్, నరేష్, ప్రదీప్, కట్టా బలరాం, కూతురు నర్సింహ పాల్గొన్నారు.

ఎర్రగడ్డ బి.శంకర్‌లాల్ నగర్‌లో..

ఎర్రగడ్డ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప మాలధారణ ఎంతో పవిత్రమైనదని, మాల ధారణ మనిషిలో ఎన్నో మార్పులను తెస్తుందని గురుస్వామి ఎస్.గోపి అన్నారు. శుక్రవారం ఎర్రగడ్డ బి.శంకర్ లాల్ నగర్‌లో పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవిత ప్రయాణంలో గాడి తప్పిన ఎంతోమంది అయ్యప్ప మాల ధరించి సక్రమ మార్గంలో నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు పృథ్వీరాజ్, రవి, ప్రసాద్, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

ముగిసిన మండల పూజలు

బంజారాహిల్స్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజలు గురువారం ముగిశాయి. ఉదయం గణపతిహోమం, పంచామృత అభిషేకం అనంతరం లక్ష పుష్పార్చన నిర్వహించారు. పుష్పాలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. పూర్ణాహుతి, సాయంత్రం పల్లకీ సేవ హరివరాసనం నిర్వహించడంతో ఉత్సవాలు పూర్తయ్యాయి.

ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూనే ఉండాలి

బంజారాహిల్స్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): దేశంలో 2040 సంవత్సరం నాటికి నిరక్షరాస్యతను పూర్తిగా రూపుమాపడంతో పాటు విద్యార్థులకు అధునాతన విద్యా విధానాలను అందించే లక్ష్యంతో ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూనే ఉండాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ (ఐఎస్‌టీఎం) జాయింట్ డైరెక్టర్ గుంజన్ గాంధీ అన్నారు. నగరానికి చెందిన సీబీఎస్ఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మాదాపూర్‌లోని మెరీడియన్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంజన్ గాంధీ మాట్లాడుతూ.. ప్రస్తుత జాతీయ విద్యా విధాన పాలసీలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు తీసుకొచ్చిందని, ఆ మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు పాఠాలు బోధించే విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 21వ శతాబ్దంలో ఉపాధ్యాయులకు ఏ విధమైన నైపుణ్యాలు కలిగి ఉండాలనే అంశంపై ప్రత్యేకంగా ఈ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో నగరంలోని 83 పాఠశాలలకు చెందిన అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తిరువనంతపురం రిసోర్స్ పర్సన్ ప్రదీప్ జార్జ్, విజయవాడ సీబీఎస్‌ఈ అరుణ, మెరిడీయన్ స్కూల్ ప్రిన్సిపాల్ భవాని పాల్గొన్నారు.


శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఐఎస్‌టీఎం జాయింట్ డైరెక్టర్ గుంజన్ గాంధీ

ప్రజావాణికి 154 అర్జీలు

బేగంపేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 154 అర్జీలు వచ్చాయి. ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ కన్నుమూసిన నేపథ్యంలో ప్రభుత్వం శుక్రవారం సెలవు ప్రకటించినప్పటికీ ఈ సమాచారం తెలియక వచ్చిన ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు కార్యక్రమాన్ని కొనసాగించినట్లు డా.చిన్నారెడ్డి తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు 59, విద్యుత్ శాఖకు 26, రెవెన్యూ శాఖకు 18, హోంశాఖకు 8, వ్యవసాయ శాఖకు 5, ఇతర శాఖలకు 38 అర్జీలు వచ్చినట్లు ప్రజావాణి అధికారులు వెల్లడించారు.

తాగునీటిపై ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్, ఓఅండ్ఎం అధికారులతో ఎంసీసీ (మెట్రో కస్టమర్ కేర్) ఫిర్యాదులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అధికారులు సొంతంగా ప్రణాళికలు వేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా, కలుషిత నీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మ్యాన్‌హోళ్లు పొంగితే వెంటనే పూడిక తీయాలని సూచించారు.

ట్యాంకర్ల సరఫరాపై ఈడీ సమీక్ష

జలమండలి నీటి ట్యాంకర్ల బుకింగ్, సరఫరా తీరుపై ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ట్యాంకర్ల బుకింగ్, సరఫరా, వెయిటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్యాంకర్లు బుక్ చేసుకున్న వారికి వీలైనంత త్వరగా సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రెసిడెన్షియల్ అవసరాలకు ట్యాంకర్లు బుక్ చేసుకునే వారికి సరఫరాలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు.


ఆర్ఐ కిరణ్, వీఆర్ఓ అనిల్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

వాటర్‌ప్లాంట్ సీజ్ చేయకుండా అడ్డుకున్న సీపీఎం నాయకులు

యూసుఫ్‌గూడ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ శ్రీరామ్‌నగర్ ప్రాంతంలోని గంగానగర్ మినీ వాటర్‌ప్లాంట్ సీజ్ చేసేందుకు వచ్చిన రెవెన్యూ అధికారులను సీపీఎం నాయకులు, వాటర్‌ప్లాంట్‌ల యజమానులు అడ్డుకున్నారు. గంగానగర్‌లో ఫిరోజ్‌ఖాన్ అనే వ్యక్తి మినీవాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్నాడు. అయితే రెవెన్యూ అధికారులు చట్టవిరుద్ధంగా నడుస్తుందంటూ సీజ్ చేసేందుకు వచ్చారు. సీపీఎం నాయకులు, వాటర్‌ప్లాంట్‌ల యజమానులు అక్కడకు చేరుకుని సీజ్ చేయవద్దన్నారు. చట్ట విరుద్ధంగా ఉన్నవాటిని సీజ్ చేయాలని అధికారులు చెప్పటంతో సీపీఎం నాయకులు, వాటర్‌ప్లాంట్ యజమానులు అక్కడ ధర్నా చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు ఉన్నతాధికారులకు విషయం తెలిపి సీజ్ చేయకుండా వెళ్లిపోయారు. ప్రజలకు తక్కువ ధరకు తాగునీరు అందిస్తున్న మినీ వాటర్‌ప్లాంట్‌లపై అధికారులు వేధింపులకు పాల్పడవద్దని ఆర్ఐ కిరణ్, వీఆర్ఓ అనిల్‌కు సీపీఎం నాయకులు, వాటర్‌ప్లాంట్ యజమానులు వినతిపత్రం అందించారు.

యువతి అదృశ్యం

బోరబండ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): యువతి అదృశ్యమైన ఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ తుల్జారం తెలిపిన వివరాల ప్రకారం.. కార్మికనగర్ ఇంద్రానగర్‌కు చెందిన మౌనిక అలియాస్ పావని(27) మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో హౌస్ కీపింగ్‌గా పనిచేస్తుంది. ఈ నెల 23న పనికి వెళ్లిన ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో తండ్రి నరసింహ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాగునీటిపై ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

● జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్, ఓఅండ్ఎం అధికారులతో ఎంసీసీ (మెట్రో కస్టమర్ కేర్) ఫిర్యాదులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అధికారులు సొంతంగా ప్రణాళికలు వేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా, కలుషిత నీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మ్యాన్‌హోళ్లు పొంగితే వెంటనే పూడిక తీయాలని సూచించారు.

ట్యాంకర్ల సరఫరాపై ఈడీ సమీక్ష

జలమండలి నీటి ట్యాంకర్ల బుకింగ్, సరఫరా తీరుపై ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ట్యాంకర్ల బుకింగ్, సరఫరా, వెయిటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్యాంకర్లు బుక్ చేసుకున్న వారికి వీలైనంత త్వరగా సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రెసిడెన్షియల్ అవసరాలకు ట్యాంకర్లు బుక్ చేసుకునే వారికి సరఫరాలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు.

'ప్రజావాణి'కి 154 అర్జీలు

బేగంపేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 154 అర్జీలు వచ్చాయి. ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ కన్నుమూసిన నేపథ్యంలో ప్రభుత్వం శుక్రవారం సెలవు ప్రకటించినప్పటికీ ఈ సమాచారం తెలియక వచ్చిన ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు కార్యక్రమాన్ని కొనసాగించినట్లు డా.చిన్నారెడ్డి తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు 59, విద్యుత్ శాఖకు 26, రెవెన్యూ శాఖకు 18, హోంశాఖకు 8, వ్యవసాయ శాఖకు 5, ఇతర శాఖలకు 38 అర్జీలు వచ్చినట్లు ప్రజావాణి అధికారులు వెల్లడించారు.

ఏసీపీ శంకర్‌రాజుకు ధన్యవాదాలు

● దయానంద్ గురుస్వామి


కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు

అడ్డగుట్ట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ కిష్టయ్య చికిత్సకు ప్రైవేట్ ఆస్పత్రి బిల్లులో రాయితీ కల్పించిన నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజుకు ప్రత్యేక ధన్యవాదాలని తెలంగాణ హోంగార్డుల సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు కొత్వాల్ దయానంద్ గురుస్వామి పేర్కొన్నారు. ట్యాంక్‌బండ్ తెలుగుతల్లి ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా వైద్యం కోసం సికింద్రాబాద్ అపోలో ఆస్పత్రిలో చేర్పించారు. అయితే, ప్రతిరోజూ రూ.1 లక్ష బిల్లు చెల్లించాలని చెప్పడంతో.. ఆస్పత్రికి వచ్చిన ఏసీపీ శంకర్‌రాజు యాజమాన్యంతో మాట్లాడి రాయితీ కల్పించినట్లు తెలిపారు. కాగా, అపోలో నుంచి డిశ్చార్జి అయితే కిష్టయ్యను ఎల్బీనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

● ఈ నెల 18న భువనగిరిలో ఘటన


● చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి

భువనగిరి టౌన్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలోని ఎస్వీ లాడ్జిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పట్టణ ఎస్‌ఐ కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ జిల్లా రాయపల్లి మండలం కొండూరు గ్రామానికి చెందిన కర్రె రాజిరెడ్డి(45) ఉపాధి నిమిత్తం కుటుంబంతో కలిసి కొద్దికాలంగా హైదరాబాద్ బోయినపల్లి ఉమానగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 16వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాజిరెడ్డి మరుసటి రోజు వరకు ఇంటికి వెళ్లకపోవడంతో భార్య కర్రె సరళ బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో 17వ తేదీన ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఈ నెల 18వ తేదీన తెల్లవారుజామున 2 గంటలకు రాజిరెడ్డి భార్యకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ వెంట తెచ్చుకున్న క్రిమిసంహారక మందును తాగుతూ వీడియో కాల్ చేసి అడ్రస్ చెప్పాడు. దీంతో ఆమె ఏడుస్తూ అడ్రస్ చెప్పాలని ప్రాధేయపడగా భువనగిరి ఎస్వీ లాడ్జి లొకేషన్‌ను షేర్ చేశాడు. ఆమె ఇచ్చిన సమాచారంతో భువనగిరి పట్టణ పోలీసులు ఎస్వీ లాడ్జికి చేరుకొని జిల్లా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అప్పులబాధ తాళలేక ఆత్మహత్య

బోయిన్‌పల్లి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): అప్పులబాధ తాళలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బోయిన్‌పల్లి ఎస్‌ఐ నాగేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం... వనపర్తి జిల్లా మహబూబాబాద్ కదిరాపాడు గ్రామానికి చెందిన ముదావత్ నర్సింహ(41) తన భార్య శ్యామలమ్మతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఓల్డ్ బోయిన్‌పల్లిలో నివాసం ఉంటూ అక్కడే అరేబియన్ బేకరీ వద్ద కొబ్బరి బొండాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం ఓ బ్యాంకులో సుమారు రూ. 4 లక్షల లోన్ తీసుకున్నారు. బ్యాంకులో సకాలంలో లోన్ చెల్లించలేకపోవడంతో బ్యాంకు సిబ్బంది నుంచి లోన్ కట్టాలని ఒత్తిళ్లు రావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు ఇంట్లో ఎవరులేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

కుమారుడి చికిత్స కోసం వచ్చిన మహిళ అదృశ్యం


పోచవ్వ (ఫైల్)

బోరబండ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మహిళ అదృశ్యమైన ఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై తుల్జారాం తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా తిరాక్‌పల్లికి చెందిన పోచవ్వ(60) కుమారుడు ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో కొంతకాలంగా చికిత్స పొందుతున్నాడు. అతడికి సహాయకురాలిగా పోచవ్వ వచ్చింది. సోదరి సంగీత తమ్ముడిని (రోగి) చూడటానికి బుధవారం ఆసుపత్రికి వచ్చింది. ఈ సమయంలో తల్లి పోచవ్వ బయటికి వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో కూతురు సంగీత బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డేటింగ్ యాప్‌లో పరిచయం.. రూ.10 వేలతో ఉడాయింపు

బంజారాహిల్స్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): డేటింగ్ యాప్‌లో పరిచయమైన వ్యక్తి తన ఇంటికి వచ్చి రూ.పది వేలు బలవంతంగా తీసుకెళ్లాడని మరో వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ముంబైకి చెందిన చుర్‌కిత్‌సింగ్ ఆనంద్ షేక్‌పేటలో ఉంటూ ట్యాక్స్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నాడు. అతడు తరుచూ తన వివరాలను డేటింగ్ యాప్‌లో పెడుతుంటాడు. ఈ విధంగా ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈ నెల 26న ఇద్దరూ కలుసుకోవాలని నిర్ణయించారు. చుర్‌కిత్ సింగ్ తన ఫ్లాటుకు రావాలని సూచించగా సదరు వ్యక్తి వచ్చాడు. ఇద్దరూ కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఇంతలో సదరు వ్యక్తి ఆగ్రహంతో ఊగిపోతూ హంగామా సృష్టించాడు. తనకు రూ.పదిహేను కావాలని, లేదంటే అపార్ట్‌మెంట్‌లో బండారం బయట పెడతానని బెదిరించాడు. భయపడ్డ చుర్‌కిత్ సింగ్ పది వేల రూపాయలు అతని ఖాతాలో జమ చేశాడు. అనంతరం తాను మోసపోయానని గ్రహించి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ చౌరస్తా వద్ద మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జంపన్న ప్రతాప్, మర్రి అమరేందర్‌రెడ్డి


సికింద్రాబాద్ రైల్‌నిలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్. నిర్మల జయరాం, శ్రీధర్


రాణీగంజ్ ఓల్డ్ గాస్మండిలో నివాళులర్పించిన సనత్‌నగర్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు త్రికాల మనోజ్‌కుమార్ తదితరులు

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళి

బోయిన్‌పల్లి, డిసెంబర్ 27 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ చౌరస్తా అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నేతలు మర్రి అమరేందర్ రెడ్డి, ముప్పిడి మధుకర్‌లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌తో కలిసి మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూల మాలలువేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఎన్నో ఆర్థిక సంస్కరణలు అమలుచేసి దేశాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్వంత్ రెడ్డి, ప్రభు గుప్తా, అరుణ్ యాదవ్, హరికృష్ణ, సదానంద్, రాజు, క్రాంతి, మధు తదితరులు పాల్గొన్నారు.

రెజిమెంటల్‌బజార్, డిసెంబర్ 27 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక సంస్కరణల ఆద్యుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటని కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగర ఉపాధ్యక్షుడు అల్లాడి గౌరిశంకర్, నందికంటి రవి అన్నారు. శుక్రవారం రెజిమెంటల్‌బజార్ గండి మైసమ్మ కమాన్ వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేక్ శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

తార్నాకలో..

తార్నాక, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మన్మోహన్‌సింగ్ అనేక నూతన సంస్కరణలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లారని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి అన్నారు. మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం తార్నాకలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు.

మన్మోహన్‌సింగ్ సంస్కరణలు భేష్

బౌద్ధనగర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ సంస్కరణలు మరువలేనివని, ఆయన మరణం దేశానికి తీరనిలోటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ అన్నారు.


మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళుర్పిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి తదితరులు


విక్టోరియాగంజ్ చౌరస్తాలో నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాంగోపాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు దుండిగల్ల మల్లికార్జున్, రఘు యాదవ్, విను, రహీం, రఘు ముదిరాజ్, భవీన్, మౌలా, నూమన్, జయంత్ తదితరులు


నివాళులర్పిస్తున్న అల్లాడి గౌరీశంకర్, నందికంటి రవి, కాంగ్రెస్ నాయకులు

అయ్యప్ప మహాపడిపూజలో ప్రముఖులు


అయ్యప్ప పడిపూజలో తీగుల్ల రామేశ్వర్ గౌడ్


అరట్టు ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

రెజిమెంటల్‌బజార్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్, రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో రాజకీయ ప్రముఖులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. గురువారం రాత్రి టకరా బస్తీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు హరీష్‌రావు, వివేకానంద్, ముఠా గోపాల్, ఎర్రోళ్ల శ్రీనివాస్, తలసాని సాయికిరణ్, జైసింహ, తీగుల్ల కిషోర్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

వైభవంగా అయ్యప్పస్వామి అరట్టు ఊరేగింపు

బోయిన్‌పల్లి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లిలో అయ్యప్పస్వామి అరట్టు ఊరేగింపు ఉత్సవం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు పరిధిలోగల రాయల్ ఎన్‌క్లేవ్‌లోని శబరిమల అయ్యప్ప తీర్థ క్షేత్రం దేవాలయం ఛైర్మన్ కపిల్ గురుస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయంలో ఉదయం గణపతి హోమం, సుబ్రహ్మణ్యస్వామి పూజ, అనంతరం ప్రత్యేక పూజలు చేసిన ఆలయ అర్చకులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను హరిమర క్షేత్రం నుంచి అక్బార్‌నగర్, హస్మత్‌పేట్, దుబాయిగేట్, యూనియన్ బ్యాంకు, స్పెన్సర్ సూపర్‌మార్కెట్, మహాత్మానగర్, పార్క్‌వ్యూ కాలనీ, తిరుమలగిరి ఎమ్మార్వో కార్యాలయం ప్రధాన వీధుల గుండా ఊరేగించారు.

కన్నుల పండువగా శోభాయాత్ర

చిలకలగూడ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, సంప్రదాయ నృత్యాలతో అయ్యప్ప శోభాయాత్ర కన్నుల పండువగా నిర్వహించారు. చిలకలగూడ శివాలయం నుంచి ప్రారంభమై సీతాఫల్‌మండి, కేశవనగర్ కాలనీ మీదుగా మెట్టుగూడ అయ్యప్ప ఆలయానికి చేరుకుంది. భక్తులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కార్పొరేటర్ రాసూరి సునీత ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే కఠిన చర్యలు

రెజిమెంటల్‌బజార్, డిసెంబర్ 27 (ఆంధ్రజ్యోతి): రోడ్లు, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే ట్రాఫిక్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపశంకర్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అవుట్ గేట్ నుంచి 31 బస్టాప్ వరకు రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారికి అవగాహన కల్పించి, ఆక్రమణలు తొలిగించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ పాదచారులు, వాహనదారులకు అసౌకర్యం కలిగేలా కొంతమంది ఇష్టానుసారంగా రోడ్లు, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని ట్రాఫిక్ పోలీసులు తొలిగించినా మళ్లీ ఆక్రమించి వ్యాపారాలు పెడుతున్నారని అన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.


ఆక్రమణలను తొలగిస్తున్న మహంకాళి ట్రాఫిక్ పోలీసులు

రైళ్లలో నేరాలపై నిఘా

● ఏడాదిలో 97 మందిని పట్టుకున్న ఆర్పీఎఫ్ పోలీసులు


మొబైల్ నిందితుడిని పట్టుకున్న ఆర్పీఎఫ్ రుద్రమ్మ నాగమ్మ టీం కానిస్టేబుళ్లు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రైళ్లలో ప్రయాణం చేసే ప్రయాణికులకు దొంగల భయం ఉంటుంది. రాత్రి ప్రయాణంలో ప్రయాణికులు నిద్ర కూడ పట్టదు. రైళ్లలో నేరాలు అరికట్టేందుకు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ సెక్యూరిటీ కమిషనర్ డెబస్మితి బెనర్జీ ఆదేశాల మేరకు ఈ ఏడాది జనవరిలో ఆర్పీఎఫ్ అనుబంధంగా ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుళ్లకు అదనపు బాధ్యత అప్పగించింది. ఆర్పీఎఫ్ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా సికింద్రాబాద్ డివిజన్‌లో రుద్రమ్మ, నాగమ్మ టీం పేర్లతో నామకరణం చేసి ఈ టీంలో మహిళా కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తుంటారు. సికింద్రాబాద్ నుంచి ఖాజీపేట్, కాగజ్‌నగర్ వైపు ప్రాంతాల్లో ఈ టీం మహిళా కానిస్టేబుళ్లు రెక్కీ నిర్వహిస్తారు. సివిల్ డ్రెస్‌లో తోటి ప్రయాణికుల్లా సికింద్రాబాద్ నుంచి వెళ్లే ప్రతి రైలులో ప్రయాణం చేస్తూ దొంగల ఆటకట్టించేందుకు ఈ బృందాలు పనిచేస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో సికింద్రాబాద్ బేగంపేట్ హైదరాబాద్ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణం చేస్తూ ఎవరు దొంగలు అనేది పసిగడతారు. మొబైల్ చోరీలు చేసి రైల్వేస్టేషన్‌లలో అనుమానాస్పదస్థితిలో తిరుగుతున్న వ్యక్తుల్ని పసిగట్టి పట్టుకుంటారు. రైళ్లలో గస్తీ తిరుగుతున్న రుద్రమ్మ, నాగమ్మ ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుళ్లు అనే విషయం ప్రయాణికులకు తెలియకుండానే బోగీల్లో రెక్కీ చేస్తారు. అవసరమైన పరిస్థితిలో చాలా వరకు జనరల్ బోగిలో సైతం ప్రయాణం చేస్తున్న ఆర్పీఎఫ్ మహిళ కానిస్టేబుళ్లు దొంగల్ని పట్టుకునే క్రమంలో రెక్కీ నిర్వహిస్తారు.

రైళ్లలో రుద్రమ్మ శక్తి టీం బృందాల నిఘా



రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ డెబస్మితి బెనర్జీ ఆదేశాల మేరకు రైళ్లలో నేరాలు జరగకుండా ఉండేందుకు ఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆర్పీఎఫ్ బృందాలను ఏర్పాటు చేశాం. సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ శక్తి టీం, రుద్రమ్మ టీంలో ఆర్పీఎఫ్ మహిళ కానిస్టేబుళ్లు ప్రత్యేకంగా నేరాలు అదుపుచేయడానికి ఉంటారు. ఇరవై నాలుగు గంటలు రైళ్లలో నిఘా పెడతారు. 2024 డిసెంబరు వరకు రైళ్లలో నేరాలకు పాల్పడుతున్న 97 మంది నిందితులను పట్టుకున్నాం. నిందితుల నుంచి ఖరీదైన మొబైళ్లను స్వాధీనం చేసుకున్నాం. పాత నేరస్థులపై నిఘా ఉంచాం.

\- నసీమా, బేగంపేట్ రైల్వే స్టేషన్ ఆర్పీఎఫ్ ఎస్సై

అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

● సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సింహాద్రి

తార్నాక, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): డా. బీఆర్ అంబేడ్కర్‌ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.సింహాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తార్నాకలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ గత పది సంవత్సరాలుగా భారత రాజ్యాంగాన్ని బలహీన పరుస్తూ, రాజ్యాంగ లక్ష్యాలను అగౌరవపరుస్తూ తమ పాలనను కొనసాగిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా అమిత్ షా ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో ఈ నెల 28న సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బరిగెల స్వరూపారాణి, బోనాల విజయ్‌కుమార్, మేకల బాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పెయింటింగ్ ఆర్టిస్టుల సమస్యలను పరిష్కరించాలి

● తెలంగాణ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు

తార్నాక, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెయింటింగ్ ఆర్టిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో అసోసియేషన్ రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా సరైన జీవనోపాధి లేని చిత్ర కళాకారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చిత్ర కళాకారులను ఆర్థికంగా ప్రోత్సహించడానికి ప్రభుత్వ సంక్షేమ రంగాలకు సంబంధించిన పనులు ఇవ్వడంతో పాటు నగర సుందరీకరణలో ఆర్టిస్టులను భాగస్వాములను చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా చిత్ర కళాకారులను ఆదుకోవడానికి హెల్త్ కార్డులను, ప్రమాద బీమా వంటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర కళాకారులు రాజ్‌నాథ్, వాసు, శ్రీరామ్, జ్ఞానేశ్వర్, రాజేశ్వర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న చర్చి నిర్వాహకులు తదితరులు

ఉత్సాహంగా స్పోర్ట్స్ మీట్

తార్నాక, ఆంధ్రజ్యోతి: సౌత్ లాలాగూడాలోని బాప్టిస్ట్ చర్చి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చి సభ్యులు శుక్రవారం లాలాపేట్‌లోని ప్రొ.జయశంకర్ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ మీట్ 2024 పోటీలను నిర్వహించారు. మహిళలు, పురుషులు, చిన్నారులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి అధ్యక్షుడు క్రిస్టోఫర్, వైస్ ప్రెసిడెంట్ బి.ప్రవీణ్, సెక్రటరీ బి.వీర కుమార్, జాయింట్ సెక్రటరీ డి.స్యామ్‌సన్, ట్రెజరర్ ఎం.గౌతం కుమార్ పాల్గొన్నారు.

ఏఐ అన్ని రంగాలకు విస్తరిస్తోంది

● ప్రముఖ శాస్త్రవేత్త రాజాబాబు

ఖైరతాబాద్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధస్సు అన్ని రంగాలకు విస్తరిస్తోందని ప్రముఖ శాస్త్రవేత్త యు.రాజాబాబు అన్నారు. ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో ఐఈఐ తెలంగాణ స్టేట్ సెంటర్, మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో 'ఏరోస్పేస్, రక్షణ రంగంలో కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం వినియోగం' అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజాబాబు మాట్లాడుతూ.. ముఖ్యంగా ఏఐ ఏరోస్పేస్‌లో డిజైన్ తయారీ, ఇందన పొదుపు, పరికరాల్లో లోపాలను గుర్తించడం, నాణ్యతను మెరుగుపర్చడంలో ఎంతో ఉపయోపగుతుందన్నారు. అలాగే రక్షణ రంగంలో సరిహద్దుల భద్రత, ఆయుధాలు, మానవరహిత వాహనాల వినియోగంలో దోహదపడుతుందన్నారు. డీఆర్డీవో విశ్రాంత శాస్త్రవేత్తలు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ ఎం. రామ్మోహన్‌బాబు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం, దాని విశిష్టను వివరించారు. ఈ సదస్సులో ఐఈఐ తెలంగాణ స్టేట్ సెంటర్ ఛైర్మన్ డాక్టర్ జి.వెంకట సుబ్బయ్య, కార్యదర్శి డాక్టర్ కె. సీతారాంబాబు, సహాయ కార్యదర్శి డాక్టర్ ఎల్.నిర్మలా దేవి పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

హైదరాబాద్ సిటీ,. డిసెంబర్ 27(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులు కూకట్‌పల్లిలో శుక్రవారం అరెస్టు చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం ప్రాంతానికి చెందిన మూడు సంతోష్ అనే వ్యక్తి తరచూ ఖమ్మం నుంచి గంజాయి తీసుకొచ్చి రమేష్ బాబుకి ఇచ్చి అమ్మకాలు జరిపిస్తుంటాడు. శుక్రవారం సైతం ఖమ్మం నుంచి తీసుకొచ్చిన గంజాయిని రమేష్ బాబుకు ఇస్తున్న సమయంలో ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయి తీసుకొచ్చిన మూడు సంతోష్ పారిపోయాడు. నిందితుడి నుంచి 1.1 కేజీల గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టుకున్న వారిలో సీఐ నాగరాజుతో పాటు ఎస్‌ఐ జ్యోతి, హెడ్ కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుళ్లు శశికిరణ్ కార్తీక్ ఉన్నారు. గంజాయి పట్టుకున్న ఎస్టీఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, ఎస్టీఎఫ్ డీఎస్పీ తిరుపతి యాదవ్ అభినందించారు.